ఇంటర్ ఫలితాల్లో మెరిసిన గౌలిదొడ్డి బాలుర గురుకుల విద్యార్థులు

శేరిలింగంపల్లి : ఇంటర్ ఫలితాల్లో గౌలిదొడ్డి బాలుర గురుకుల కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించారు. మంగళవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పరీక్షలకు 425 మంది విద్యార్థులు హాజరవాగా 416 మంది ఏ గ్రేడ్ తో ఉత్తీర్ణులయ్యారు. సీనియర్ ఇంటర్లో సాత్విక్ గౌడ్ 992, మూర్తి 991, అశోక్ 990, జాషువా, వివేక్ 987, గాలీబ్, రాజశేఖర్ 985 మార్కులు సాధించగా, జూనియర్ ఇంటర్లో శ్రీకర్, అక్షయ్ 467, అదిపు 466, శ్రీహరి 437, ప్ర ణీత్, శ్రీకాంత్ 436 మార్కులను సాధించారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కేజీ – రూపాయలు) టమాట 15, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 23, కాకర 35, బీర 35, క్యాబేజి10, ఫ్రెంచ్ బీన్స్ 65, క్యారెట్ 21, కాలీఫ్లవర్ 18, దొండ 23, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 15, క్యాప్సికం 50, ఆలు 25, కీర 16, దోస 18, సోర 12, పొట్లకాయ 15, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామ 35, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడి 25, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 160, చింతపండు 160, కరివేపాకు 70 అని ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

కీసర : ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించే చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సీఐ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామని లిపారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది, ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

రజతోత్సవ వేడుకకు తరలుదాం

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీడిమెట్ల డివిజన్ పార్టీ శ్రేణులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవానికి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 132 – జీడిమెట్ల డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమై ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతపై స్వరాష్ట్ర సాధన ద్వారానే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించి కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అనతి కాలంలోనే అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిపిన మహోన్నత శక్తి, మన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహాసభకు భారీగా..

కేపీహెచ్‌బీ కాలనీ : వరంగల్‌లో 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ మహాసభకు నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కార్పొరేటర్ పగడాల శిరీష కోరారు. మంగళవారం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు మాజీ సీఎం కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధించామని, పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించామన్నారు. నేడు.. హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నగరంలో తాగునీటి కష్టాలు మళ్లీ రావడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలను జాగృతం చేస్తూ.. సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేశ్ చౌదరి, మహిళా అధ్యక్షురాలు అనిత శ్రీపాల్, అరుణాశెట్టి, పవన్ కుమార్, పాతూరు గోపి, జస్వంత్, హరినాథ్, ముత్యపాగ శ్రీనివాస్, ఖదీర్, జయరాజ్, యాదుల్, ప్రకాశ్, కాజా పాషా, డి. ప్రకాశ్, అనిల్ కుమార్, శ్రీకాంత్, రమణ, తిరుపతిరావు, జాన్ మోజెస్, రావెల్ షా, భాస్కరరావు, లక్ష్మీ రాజ్యం, లలిత, అనిత పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో కార్పొరేటర్ శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు

రజతోత్సవ సభ ప్రాంగణం సందర్శన

బాలానగర్, ఏప్రిల్ 22 : బీఆర్ఎస్ 25 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభ ఏర్పాటు పనులను బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం సభా ప్రాంగణం వద్ద జరుగుతున్న పనులను సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, రామచంద్ర ముదిరాజ్, శ్రీహరి, గంగోని చంద్రశేఖర్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

కొండాపూర్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభలో విజయవంతం చేద్దామని చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు పారునంది శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు చందానగర్ డివిజన్ నుంచి వేల సంఖ్యలో బయలుదేరాలని పార్టీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులను కోరారు. పార్టీ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమం లో వాలా హరీశ్ రావు, సలీం, దొంతి చిన్న, అప్సర్, మల్లేశ్ యాదవ్, గిరి, ఉపేందర్, ముజాహిద్ ఖాన్,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీ ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీ ఫార్మసీ కోర్సు పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఐ) సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.in లో చూసుకోవాలని సూచించారు.

బాలానగర్ : కరాటే శిక్షణలో సమ్మర్ కోచింగ్ ఇవ్వడం అభినందనీయమని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ అన్నారు. భగత్‌సింగ్ పార్కులో తెలంగాణ రాష్ట్ర మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్ దుర్గారావు, ఆనంద్, బిక్షపతి, భాగయ్య, సురేందర్, ప్రవీణ్, శేఖర్ పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

అల్లాపూర్, ఏప్రిల్ 22: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ సబియా బేగం అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ లో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల ఐలయ్య, వీరారెడ్డి, నాగుల సత్యం, బొల్లు శ్రీనివాస్ రావు, జ్ఞానేశ్వర్, రోణంకి జగన్నాథం, తుంగం శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, కమ్మరి శ్రీనివాస్, రామకృష్ణ, సుబ్బయ్య చౌదరి, వీరాంజనేయులు, శేషారావు, యోగి రాజు, లక్ష్మి పాల్గొన్నారు

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబిహాబేగం

మియాపూర్ : ప్రజా సమస్యల పరిష్కారాల్లో ముందుండి పోరాడుతామని ఆల్విన్ కాలనీ డివిజన్ బీ ఆర్ యస్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్ రావు పేర్కొన్నారు. ప్రజల్లో ఉండి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గణేశ్ నగర్‌లో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. చాయ్ తాగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సతీశ్ రావు మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న పార్టీ సభను దిగ్విజయం చేయాలని పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు.

భూమి దినోత్సవం సందర్భంగా..



మొక్కలు నాటుతున్న గ్రీన్ ఇండియా, మెడికవర్ దవాఖానల ప్రతినిధులు

కొండాపూర్ : ప్రపంచ భూమి దినోత్సవాన్ని పురస్కరించుకొని హైటెక్ సిటీ, మెడికవర్ దవాఖాన యాజమాన్యం ' డిఫారెస్టేషన్ నుంచి రీ ఫారెస్టేషన్ వరకు, సంప్రదాయ పద్ధతుల నుంచి డిజిటల్' మార్గాల్లో సమగ్ర గ్రీన్ ఇనిషీయేటివ్‌ను ప్రారంభించింది. మంగళవారం దవాఖాన ఆవరణలో గ్రీన్ ఇండియా ఫౌండర్ సంతోష్‌తో కలిసి వైద్యులు మొక్కలు నాటి, సంరక్షణ బాధ్యత తమదేనంటూ ప్రతిజ్ఞ చేశారు. మెడికవర్ హాస్పిటల్ ఇండియా క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మెడికవర్ గ్రూప్స్ హాస్పిటల్స్‌లో డిజిటల్ టెక్నాలజీని వినియోగించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తొలి పేపర్‌లెస్ హెల్త్‌కేర్ వ్యవస్థలో అందిస్తున్నది. భూమిని కాపాడేందుకు చిన్న చిన్న ప్రయత్నాలతోనే సాధ్యమవుతుందన్నారు.

కొండాపూర్ : ప్రపంచ భూమి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ఎన్ఎన్ స్కూల్ సమీపంలో విద్యార్థులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై తమకున్న ప్రేమను చాటారు.

ప్రజల సహకారం అవసరం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్ కుమార్

జీడిమెట్ల : పోలీసులకు ప్రజల సహకారం అవసరమని బాలానగర్ జోన్ డీసీపీ కె. సురేశ్ కుమార్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్ చౌరస్తాలో జీడిమెట్ల పోలీసులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సైబరాబాద్ సీపీ ఆదేశాలతో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పోలీసులు ముందుకు సాగుతున్నట్లు డీసీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీపీ హనుమంతరావు, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్, డీఐ కనకయ్య, ఎస్సైలు నాయుడు, ప్రేమ్ సాగర్, శ్యామ్ రావు, సత్యనారాయణ, ఆటో కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల లీలలు

దుండిగల్ : గండిమైసమ్మ – దుండిగల్ మండల రెవెన్యూ అధికారుల లీలలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వ భూమిలో జరుగుతున్న నిర్మాణానికి సంబంధించి నిర్మాణదారుడిపై పోలీస్ కేసు నమోదు చేయించేందుకు వెళ్లిన అధికారులు, కొన్ని గంటల్లో ఫిర్యాదును వెనక్కి తీసుకోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముడుపులు అందడంతో వెనక్కి తీసుకున్నట్లు ఆరోపణ లు వినిపిస్తున్నాయి. స్థానికంగా ఉండే ఓ జర్నలిస్ట్ కీలకపాత్ర పోషించినట్టు తెలుసున్నది. ఇది అనుమానాస్పదంగా మారింది అంటున్నారు ప్రజలు. మేడ్చల్ డీసీపీ వా ట్సాప్ గ్రూప్‌లో చెక్కర్లు కొట్టడంతో మళ్లీ నిర్మాణదారులపై మంగళవారం సాయంత్రం దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. మెసేజ్ ను వైరల్ చేసిన ఓ రిపోర్టర్ పై కంప్లైంట్ చేసినట్టు తెలుస్తున్నది.

వివరాల్లోకి వెళితే.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గండి మైసమ్మ – దుండిగల్ మండలం, డి. పోచంపల్లిలోని సర్వే నం. 120, సాయిపూజ కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కొందరు ఇంటి నిర్మాణం చేపట్టారని అధికారులకు ఫిర్యాదులు అందాయి. సైట్‌కి వెళ్లిన అధికారులు అది ప్రభుత్వ భూముల్లోనే జరుగుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. సోమవారం కూల్చేందుకు ఆర్ఐ అన్వేశ్ ఆధ్వర్యంలో వీఆర్ఏ జితేందర్, సిబ్బంది వెళ్లగా కబ్జాదారుల నుంచి ప్రతిఘటన వ్యక్తం కావడంతో పాటు వీఆర్ఏ జితేందర్‌తో గొడవకు దిగారు. ఘటనపై దుండిగల్ రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భూ కబ్జాదారులు తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు తమపై పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలుసుకున్న భూ కబ్జాదారులు తమకు సన్నిహితులైన కొందరు విలేకరులను రంగంలోకి దింపి అనుకూలంగా మలుచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది పలు వాట్సాప్ గ్రూపులతో పాటు మేడ్చల్ డీసీపీ గ్రూపులో చక్కర్లు కొట్టడం చర్చనీయాంశంగా మారింది. పోలీసుల పాత్ర పైనా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో పనిచేస్తున్న ఆర్ఐ ఇక్కడ చార్జ్ తీసుకున్న తర్వాతే సర్వే నం. 120 లోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు విచారణ జరపాలని కోరుతున్నారు.

ఫిర్యాదు వెనక్కి తీసుకున్న మాట వాస్తవమే..

ఇదే విషయమై దుండిగల్ సీఐ సతీశ్‌ను వివరణ కోరగా.. సాయిపూజ కాలనీలోని ఓ ఇంటి నిర్మాణం విషయమై గండిమైసమ్మ– దుండిగల్ మండలం ఆర్ఐ సోమవారం తమకు ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. అంతలోనే తిరిగి వారిచ్చిన ఫిర్యాదు కాపీని వారే తీసుకువెళ్లారనీ పేర్కొన్నారు. మళ్లీ ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

మంగళ వారం మళ్లీ ఫిర్యాదు..

రెవెన్యూ అధికారుల వ్యవహార శైలి మేడ్చల్ డీసీపీ గ్రూప్, మున్సిపాలిటీలోని వివిధ గ్రూపుల్లో వైరల్ కావడంతో అధికారులు నష్ట నివారణ చర్యలు చేపట్టారు. తిరిగి మంగళవారం అక్రమ నిర్మాణ దారులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు నిర్మాణాన్ని సైతం జేసీబీతో కూల్చివేశారు. అదే సమయంలో ఆర్ఐ ప్రవర్తనపై తాసిల్దార్ మతిన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కార్యాలయానికి వచ్చే ప్రజలు, జర్నలిస్టులతో మర్యాదగా మెలగాలని సూచించినట్లు సమాచారం.

సమస్యల పరిష్కారానికి కృషి

వినాయక నగర్ లో ప్రెషర్ సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

కాలనీ వాసులతో సమావేశమైన కార్పొరేటర్ శ్రీనివాసరావు

మియాపూర్, ఏప్రిల్ 22; కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి దశలవారీగా అభివృద్ధి పనులను చేపడతామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతామన్నారు. డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ ఫేస్ ఒకటిలో నెలకొన్న సమస్యల పరిష్కారం పై కాలనీ వాసులు అసోసియేషన్ ప్రతినిధులతో కార్పొరేట్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో వీధి దీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి పూర్తిచేస్తామని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు .నిత్యం కాలనీవాసులకు అందుబాటులో ఉండి కాలనీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా నని పేర్కొన్నారు.

వినాయక నగర్ కాలనీవాసులకు కావలసిన నీరు సరఫరా చేయాలి

బాలానగర్, ఏప్రిల్ 22 : వినాయక నగర్‌లో లో ప్రెషర్ తో తాగునీటి సరఫరా కావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వినాయక్ నగర్ లో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఆయన పర్యటించి కాలనీవాసులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా లో ప్రెషర్‌తో కాకుండా కాలనీవాసులకు కావలసిన స్థాయిలో నీటిని విడుదల చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిద్ధిరాములు, గంగోని చంద్రశేఖర్, శ్రవణ్, అమర్నాథ్, ఈశ్వరయ్య, శ్రవణ్, రాజు, సమంత, నరసగౌడ్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఈఎస్ఐసీ కార్డు భరోసానిస్తుంది

దుండిగల్ : నిరుపేదల ఆరోగ్యానికి ఈఎస్ఐ కార్డు భరోసాగా నిలుస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాంపేట రాజీవ్ గృహకల్ప మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఈఎస్ఐసీ కార్డు పొందిన రాఘవులుకు మంగళవారం ఈఎస్ఐసీ సభ్యుల సమక్షంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మదర్ థెరిసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పితాని శ్రీనివాసరావు, సత్యనారాయణ, రాఘవేందర్, వేణుగోపాల్, చంద్రశేఖర్, సంతోష్ కుమార్, రాజేశ్వర్, జ్యోతి చౌదరి రాధమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసాలను ఎండగడదాం



అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులు

మల్కాజిగిరి : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ఎండగడదామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను మంగళవారం కార్పొరేటర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాం గ్రెస్ పార్టీ ప్రజలకు 420 హమీలను అమలు చేయడం లో విఫలమైందన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేసిందని ఆగ్రహం వ్య క్తం చేశారు. ప్రజలు గమనిస్తున్నారని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. రజతోత్సవం బహిరంగ సభకు ప్రతి కార్యకర్త తరలి రావాలని సూచించారు. రజతోత్సవ పోస్టర్లను గోడల కు అతికించారు. కార్యక్రమంలో శరణ్ గిరి ,యాదగిరి గౌడ్, చంద్రశేఖర్, ప్రేమ్ కుమార్ అఖిల్ ,అరుణ్, శోభన్ బాబు, లోకేశ్, సతీశ్, జామా, సాజిద్, జావిద్, మహేశ్, రేణుక, శ్వేత,సాయి, లత పాల్గొన్నారు.

నామమాత్రంగా కూల్చివేతలు

చంద్రశేఖర్ రెడ్డి నగర్‌లోని 700 గజాల స్థలంలో నిర్మించిన ఓ గదిని కూల్చివేస్తున్న దృశ్యం

దుండిగల్ : గండి మైసమ్మ – దుండిగల్ రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. డి.పోచంపల్లిలోని రెవెన్యూ కార్యాలయం పక్కనే సర్వే నం. 120 ప్రభుత్వ భూమిలో జరుగుతున్న భూ ఆక్రమణలపై నమస్తే తెలంగాణలో పేట్రేగుతున్న భూకబ్జాదారులు పేరిట కథనం మంగళవారం ప్రచురితం కావడంతో ఇక తప్పదన్నట్లుగా అధికారులు నామ మాత్రంగా కూల్చివేతలు చేపట్టారు. విలేకరి ముసుగులో తెలంగాణ భవన్ ఎదుట నిర్మిస్తున్న భవనం వైపు గాని, మసీదు వద్ద నిర్మిస్తున్న నిర్మాణం వైపు కానీ కన్నెత్తి చూడని అధికారులు కేవలం ఓ బేస్మెంటు, ఓ ప్రహరీ తో పాటు చంద్రశేఖర్ రెడ్డి నగర్‌లో నిర్మించిన గదిని కూల్చివేసి చేతులు దులుపుకున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. సర్వే నం.120 లో ప్రతినిత్యం జరుగుతున్న భూఆక్రమములను నిరోధించాలని స్థానికులు కోరుతున్నారు. మరోవైపు విలేకరుల పేరుతో కాలనీలో ఆగడాలు పెరుగుతున్నాయని, కొందరు దగ్గరుండి అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. మంగళవారం నమస్తే లో ప్రచురించిన కథనం స్థానికంగా చర్చనీయాంశంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు.